

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం । 4 । సెప్టెంబర్ । 2023 । పేజీలు : 4


## ప్రత్యేక ఓటర్ నమోదు శిబిరాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్





**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 3 మనం న్యూస్ ):** ఆదివారం నాగార్జునసాగర్ నియోజకవర్గం నందికొండ పట్టణం హిల్ కాలనీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో గల 97, 98,99, 100, 101 పోలింగ్ స్టేషన్లనకు సంబందించి ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓటర్ నమోదు కార్యక్రమం ద్వారా పటిష్ట ఓటర్ జాబితా రూపొందించాలని అన్నారు.ఓటర్ నమోదు,ఓటర్ జాబితాలో మార్పులు,చేర్పులకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి అడిగి తెలుసుకొని రిజిస్టర్ లను పరిశీలించారు.డబుల్ ఓటర్లను ఎట్టి పరిస్థితిలోనూ ఓటర్ జాబితాలో లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా చనిపోయిన ఓటర్లకు సంబంధించిన వివరాలు మరణం పత్రము లేదా కుటుంబ సభ్యుల చేత నిర్ణీత ఫారంలో వివరాలు సేకరించి తొలగించాలన్నారు.1 అక్టోబర్ 2023 నాటికి18 సం.లు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండేలా బి.ఎల్. ఓ లుకృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, తహశిల్దార్ సరోజ పావని పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి దీవించాలి : మంత్రి

**సూర్యాపేట**
**సెప్టెంబర్ 03 మనం ప్రతినిధిః**

రాష్ట్రంలో మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చేలా ముత్యలమ్మ చల్లని దీవెనలు ఉండాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డ ఇంద్రవెల్లి ముత్యలమ్మ బోనాల సందర్భంగా బోనం ఎత్తి, దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... రాష్ట్రంలో సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాలు అని, గ్రామ దేవతలను తమ ఇంటి ఆడపడుచుగా భావించి పూజించే విశిష్టమైన ఆచారం కేవలం తెలంగాణలోనే ఉందని అన్నారు. బోనాల సమయంలో అమ్మవార్లు తమ ఇంటికి వస్తారని ప్రజలు విశ్వసిస్తారని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులన్ని అమ్మ ఆశీస్సులతోనే దిగ్విజయంగా అమలు చేసుకుంటున్నామని తెలిపారు. గత పాలకుల హయంలో తాళ్లగడ్డ అభివృద్దికి నోచుకోలేదని, ఇప్పుడు బంగారుగడ్డగా మారిందన్నారు. శాంతి భద్రతలు అధుపులో ఉన్నాయని, వీటికి తోడు వ్యాపారంగంలో సూర్యాపేట దినదినాభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఇలాగే అభివృద్ధిలో రాష్ట్రం, పేట జిల్లా దూసుకుపోవాలని, అమ్మ ఆశీస్సులు ప్రజలందరిపైన ఉండాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఆయనతో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ గొపగాని వెంకటనారాయణ, చిరువెళ్ల శభరి, దుర్గయ్య, వెంకన్న, నాగయ్య, బాలసైదులు, శ్రీనివాస్, యాదగిరి, వేణు, రాంబాబు తదితరులు పాల్గోన్నారు.



## కెసిఆర్ నాయకత్వంలోనే మైనారిటీల అభివృద్ధి: ఎమ్మెల్యే కంచర్ల

**– దేశంలో ఎక్కలేని సంక్షేమ పథకాలు తెలంగాణలో ముస్లింల కోసం**
**– మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్**




**నల్గొండ-సెప్టెంబర్ 3( మనం న్యూస్) :** మైనార్టీ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇషాక్ మొదటిసారిగా నల్లగొండకు వచ్చిన సందర్భంగా నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి గారు బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా సన్మానించారు... ఇదే సందర్భంలో నల్లగొండ మాన్యం చెలక కు చెందిన వివిధ వార్డుల నుండి మహమ్మద్ షాహిద్ భాయ్ ఎస్కే చాంద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు నాయకులు... 500 మందికి పైగా భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి కంచర్ల,ఇంతియాజ్,సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.. వారు గులాబీ కండవాలు కప్పి సాధరపూర్వకంగా పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ... కెసిఆర్ నాయకత్వంలో అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నారని... 20 సంవత్సరాలుగా నల్గొండ ప్రజలను మభ్యపెట్టి మాటలతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని ఓడిస్తే నల్లగొండలో దత్తత తీసుకుంటానని గత ఎన్నికల్లో చెప్పిన మాటకు కట్టుబడి నేడు నల్లగొండ నువ్వు నందనవనంగా 1300 కోట్ల రూపాయల ఖర్చుతో తీర్చిదిద్దుతున్నామని ఎందుకు మీ అందరి సహకారం మరోసారి కావాలని...


వివరాలు 4లో


## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలి

**– అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి**



**భువనగిరి, సెప్టెంబర్ 3 (మనం న్యూస్):** ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి కోరారు. ఆదివారం నాడు ఆయన బొమ్మలరామారం మండలంలోని రామలింగంపల్లి 15, రంగాపురం 20 నెంబర్ల పోలింగ్ కేంద్రాలలో నిర్వహించబడుతున్న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలని, నూతన ఓటరు నమోదుతో పాటు ఓటరు జాబితాలో మార్పులు, సవరణలు, తొలగింపులకు అవకాశం కల్పించడం జరిగిందని, ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలలో నూతన ఓటరు నమోదు, సవరణలు, మార్పులు, తొలగింపుల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, వయసు, అర్హత గల ట్రాన్స్ జెండర్లు, దివ్యాంగులు, ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో, ఓటర్ హెల్ప్‌లైన్ మొబైల్ యాప్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి తిరుగుతూ ఓటరు జాబితాలో పేర్లు లేని వారిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించాలని, పద్దెనిమిదేళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా పేరు నమోదు చేసుకునేలా చూడాలని సూచించారు. ఇంటింటి సర్వే నిర్వహించే సమయంలో ఓటరు నమోదు, మార్పులు చేర్పులకు సంబంధించిన దరఖాస్తు ఫారాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ప్రత్యేక శిబిరాల సందర్భంగా ఎంతమంది పేర్లు నమోదు చేసుకున్నారు, వారిలో 18 – 19 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఎంతమంది ఉన్నారు, వారి వద్ద నుండి సేకరించిన ధ్రువీకరణ పత్రాలు తదితర వివరాలను ఆరా తీశారు. ఓటరు జాబితాలో పేర్లు తొలగించే విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, మృతి చెందిన వారి మరణ ధ్రువీకరణ పత్రాన్ని కుటుంబ సభ్యుల నుండి సేకరించి క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దార్ రామానుజాచారి తదితరులు పాల్గొన్నారు.

# జమీయత్ ఉలేమా భారతీయ ముస్లింలలో అతిపెద్ద బలమైన సంస్థ

## – ఆ సంస్థ జిల్లా అధ్యక్షులు మౌలానా ఏసనుద్దీన్ ఖాస్మి

**నల్గొండ –సెప్టెంబర్ 3 (మనం న్యూస్ ) :** జమియత్ ఉలేమా భారతీయ ముస్లింలలో అతిపెద్ద బలమైన మరియు వ్యవస్థీకృత వందల సంవత్సరాల సమూహంలో ఒకటి అని జమీయత్ ఉలేమా జిల్లా అధ్యక్షులు మౌలానా ఎస్సానుఉద్దీన్ ఖాస్మి అన్నారు. ఆదివారం పట్టణంలోని దారులు ఉలుం ఉర్దూ మీడియం పాఠశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో త్యాగాలు చేసిన సంస్థ. ఈ సంస్థ వివిధ రంగాలలో దేశంలోని ముస్లింలకు మార్గదర్శకత్వం మరియు నాయకత్వం కోసం పనిచేస్తుంది. దేశవ్యాప్తంగా లక్షలాది మంది ముస్లింలు దాని సభ్యులు. ముస్లింల సమస్యలు, వారికి జరిగిన అన్యాయంపై ఈ పార్టీ గళం విప్పుతుంది. మైనారిటీలకు సంబంధించి జమియత్ ఉలేమా యొక్క ముఖ్యమైన సమావేశం సెప్టెంబర్ 10 సాయంత్రం 6 గంటలకు ఆర్ అండ్ బి మైదానం, క్లాక్ టవర్ సమీపంలో జరుగనుంది. ఇందులో రాష్ట్ర ముస్లింల సమస్యలపై డిక్లరేషన్‌ను ఆమోదించనున్నారు. ఈ కార్యక్రమం ఏ రాజకీయ పార్టీకి సంబంధించినది కాదు మరియు జమియత్ ఉలేమా ఏ రాజకీయ పార్టీకి సంబంధించినది కాదు. ఈ బహిరంగ సభలో రాష్ట్ర అధికారులు మరియు జమియత్ ఉలేమా హింద్ అధ్యక్షుల ప్రకటనలు ఉంటాయి. ఐక్య జిల్లా నల్గొండ ముస్లింలందరూ అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా మనవి. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ఉపాధ్యక్షుడు ముఫ్తీ సిద్ధిక్ అహ్మద్, ప్రధాన కార్య దర్శి మౌలానా అక్బర్ ఖాన్, హఫీజ్ ఫుర్కాన్, హఫీజ్ అతీఖ్, మౌలానా వాహిద్, మౌలానా యాసిర్, హఫీజ్ శంసుద్దీన్ పాల్గొన్నారు.



# ఒకవైపుపచ్చని చెట్లపై గొడ్డలి వేటు – మరోవైపు కోటి వృక్షార్చన

**నాగార్జునసాగర్, సెప్టెంబర్ 3 మన న్యూస్:** నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని పైలాన్ పిల్లర్ నుంచి జన్కో గెస్ట్ హౌస్ వరకు 60 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ రోడ్డు విస్తరణ పనులకారణంగాపచ్చని చెట్లునేలమట్టమవుతున్నాయి ఒకవైపు పచ్చని చెట్లపై గొడ్డలి వేటు పడుతుంటే మరోవైపు కోటి వృక్షార్చన చేసి చెట్లను నాటడం ఏ విధంగా సబబో ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎన్నో ఏళ్లకాలం నాటి చెట్టు సైతం ఆనవాళ్లను కోల్పోవాల్సి వస్తోంది.కాలని వాసులకు స్వచ్ఛమైన గాలిని అందించే దశాబ్దాల కాలం నాటి చెట్లు కనుమరుగవుతున్నాయి.స్వచ్ఛమైన గాలి, నీడను అందించే చెట్లు ఇప్పుడు రోడ్డు విస్తరణ పనుల కారణంగా నేలకొంగాల్సి వస్తోంది. 10 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ రోడ్డు మోడిఫికేషన్ పనుల తో కాలనీ యొక్క రూపురేఖలు పూర్తిగా మారనున్నాయి.మధ్యలో డివైడర్ తో ఈ రోడ్ల వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టనున్నారు.కార్యక్రమాన్ని మూడు నెలల్లో పూర్తి చేయనున్నారు.



# చింతపల్లి బైపాస్ క్రాస్ రోడ్డు పై భద్రతా చర్యలు చేపట్టాలి..!

## – నేషనల్ హైవే అథారిటీ కి 6 వ వార్డు కౌన్సిలర్ సాధినేని స్రవంతి శ్రీనివాసరావు విజ్ఞప్తి ..!

**మిర్యాలగూడ సెప్టెంబర్ 03 (మనం న్యూస్) :** నిత్యం వేల వాహనాల రాకపోకలు, దగ్గర్లో స్కూల్స్, ఫంక్షన్ హాల్స్ తో నిత్యం రద్దీ గా ఉండే చింతపల్లి బైపాస్ క్రాస్ రోడ్డు వద్ద ఎటువంటి స్పీడ్ బ్రేకర్ లు కానీ, బారికేడ్లు కానీ లేకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని కాబట్టి వెంటనే అక్కడ స్పీడ్ బ్రేకర్లను, బారికేడ్లను ఏర్పాటు చెయ్యాలని నేషనల్ హైవే అథారిటీ మెయింటెనెన్స్ మేనేజర్ ఎండి షాహిద్ కు శనివారం స్థానిక 6వ వార్డు కౌన్సిలర్ సాధినేని స్రవంతి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. చింతపల్లి బైపాస్ కు దగ్గర్లో ఉన్న గూడూరు క్యాంపు తండా, దిలావర్పూర్, చింతపల్లి, వాల్య తండా,బండమీది తండా మహేశ్ పురం,బాపూజీ నగర, ఇందిరమ్మ కాలనీ ల నుండి నిత్యం ప్రజలు వ్యాపార కార్యకలాపాల నిమిత్తం , నిత్యావసరాల నిమిత్తం, జీవనోపాధి నిమిత్తం చింతపల్లి బైపాస్ క్రాస్ రోడ్డు నుండి రాకపోకలు సాగిస్తుండగా ఇక్కడ ఎటువంటి ప్రమాధ సూచికలు కానీ, స్పీడ్ బ్రేక్ లు కానీ లేకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. గతంలో ఏర్పాటు చేసిన బారికేడ్లు,గార్డ్ పోస్ట్ లు ధ్వంసం అయ్యాయి. వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసి భద్రత చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమం లో మురళి చారీ,పల్ల శ్రీను,నాగేశ్వర్ రావు,నాగరాజు,వి వి రావు, సత్యనారాయణ, రామాచారి, నవీన్ పాల్గొన్నారు



# జీవో 46 ను రద్దు పర్చాలి..!

## రూరల్ కానిస్టేబుల్ అభ్యర్థుల డిమాండ్..!

**మిర్యాలగూడ సెప్టెంబర్ 03 (మనం న్యూస్) :** జీవో నెంబర్ 46 కారణంగా రూరల్ కానిస్టేబుల్ అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందని, ఈ జీవోను రద్దు పర్చాలని రూరల్ కానిస్టేబుల్ అభ్యర్థులు డిమాండ్ చేశారు. ఇదే విషయమై కానిస్టేబుల్ అభ్యర్థులు ఆదివారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ మీదుగా అమరవీరుల స్థూపం వద్దకు ర్యాలీ చేపట్టారు. అనంతరం డీఎస్పీ ఆఫీస్ కు చేరుకొని డీఎస్పీ కి ,అదే విధంగా డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ విగ్రహానికి వినత్రి పత్రం అందజేశారు. అక్కడే తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ జీవో ప్రకారం హైదరాబాద్ జిల్లా వారికి 90 మార్కులు వచ్చిన జాబ్ కు అర్హత ఉంటుందని అదే మిగిలిన జిల్లాల్లో 130 మార్కులు రావాలన్నారు. 2016, 2018 మాదిరిగానే కానిస్టేబుల్ పోస్టుల భర్తీ చేపట్టి గ్రామీణ పేద నిరుద్యోగులకు న్యాయం చేయాలని సీఎం కేసీఆర్ ను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫయాజ్, రమేష్, దుర్గా, శివ, విజయ్, దేవ్ సింగ్, మహిందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు




# అన్నదాన కార్యక్రమం

**త్రిపురారం,సెప్టెంబర్ 3 మనం న్యూస్:** మండలం మానవ సేవే మాధవ సేవలి లిఅనే మన పాండురంగారెడ్డి ఈరోజు బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యం నాగార్జున సాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలం మాటూర్ గ్రామంలో లిఝాం జోధ్య కాలం చెల్లించడం జరిగినది కావున బుసిరెడ్డి ఫౌండేషన్ తరుపున అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది అదే విధంగ మన నియోజకవర్గం లో చనిపోయి ఆర్థికంగా ఇబందివున్న నిరుపేద్ద కుటుంబానికి మన బుసిరెడ్డి ఫౌండేషన్ ఎల్లపుడు అన్నదానం చేయడానికి సిద్ధం గా ఉంటుంది సహాయం కోసం సంప్రదించ వలసిన లికాంటాక్ట్ నెంబర్ 91103 62628, 9346534535 బుసిరెడ్డి ఫౌండేషన్ నాగార్జున సాగర్ నియోజకవర్గం కో – ఆర్డినేటర్ మండలి లింగయ్యలి







# కులసంఘాల నాయకులతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం




**సెప్టెంబర్ 3 మనం న్యూస్:**మండలం జిల్లా నల్గొండ : 7 % లేని వాళ్ళ చేతుల్లో 7 పార్టీల ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ రాష్ట్రంలో 7% లేని అగ్రకులాలు 7 రాజకీయ పార్టీలకు నాయకత్వం వహించడం ఏమిటీ అనే అంశం స్థానిక అంబేద్కర్ భవన్ లో కులసంఘాల నాయకులతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తలారి రాంబాబు మహారాజ్‌లి మాట్లాడుతూ ఈ నాయకత్వ స్థానం నుండి అగ్రకుల దొరలు (వెలమ రెడ్డి కమ్మ ) తొలగి పోవాలన్నారు. ఆయా పార్టీ లన్నింటినీ 93% ఉన్న %ఎృ, ౦ఎృ, ర్%, ల చేతిలో పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై జిల్లా కేంద్రంలో 5 వ తేదీన పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డోలు దెబ్బ సంఘం అధ్యక్షుడు మల్ల యాదగిరి, కురుమ గొల్ల సంఘం జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర యాదవ్, మాదిగ జాగృతి సంఘ నాయకులు సుధాకర్,బుడిగ జంగాల జిల్లా అధ్యక్షులు సతీష్ ,మాల మహానాడు నాయకులు చంద్రశేఖర్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీలో ఘనంగా బోనాలు..!



**మిర్యాలగూడ సెప్టెంబర్ 03 (మనం న్యూస్) :**నల్గొండ జిల్లా మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు ఇందిరమ్మ కాలనీ లో కౌన్సిలర్ సాధినేని స్రవంతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మైసమ్మ , ఎల్లమ్మ తల్లి ఆలయాల వద్ద ఆదివారం ఘనంగా బోనాల వేడుకలు జరిగాయి. తెల్ల వారు జాము నుంచే ఈ బోనాలతో ఆలయాల వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్న భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడారు. ప్రతి ఏడాది ఇందిరమ్మ కాలనీ లో ఇక్కడి టెంపుల్స్ నిర్వాహకులతో కలిసి బోనాల వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తుల కోరికలు నెరవేరి వారి ఫ్యామిలీలు ఆనందంగా జీవించాలని కౌన్సిలర్ ఆకాంక్షించారు. కార్యక్రమములో నక్క శ్రీనివాస్,పతాని కృష్ణ, పసుపులేటి రాము,జాంగా లక్ష్మణ్ యాదవ్,కావలి వెంకన్న ,నక్క పాపయ్య,పులిపలుపుల శ్రీనివాస్,కొండల్ రెడ్డి,సోమిరెడ్డి,ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# పెరిక గోపాల్ ఎప్పుడు ప్రజల మనసులో నిలిచి ఉంటారు

## - నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

**నల్గొండ సెప్టెంబర్ 3 (మనం ప్రతినిధి ) :** పెరిక గోపాల్ ఎప్పటికీ ప్రజల మనసులో నిలిచి ఉంటారని నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం వేరుగోపాల్ 21వ వర్ధంతి సందర్భంగా ప్రకాశం బజార్ లోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ పట్టణంలో ని ప్రకాశం బజార్ వ్యవస్థాపకులలో ఒకరైనటువంటి పెరిక గోపాల్ గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెరిక గోపాల్ గారి కుమారులు పెరిక ఉమా మహేశ్వర్ రాజ్, పెరిక కరణ్ జయ రాజ్ , పెరిక వినాయక రాజ్ తో పాటు నల్గొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైది రెడ్డి , జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి , బి ఆర్ యస్ పట్టణ అధ్యక్షులు భోనగిరి దేవేందర్, బొర్ర సుధాకర్ , బి ఆర్ యస్ పట్టణ నాయకులు రావుల శ్రీనివాస రెడ్డి , బి ఆర్ యస్ నాయకులు మునాస వెంకన్న , కౌన్సిలర్ ఖయ్యుమ్ భేగ్ ,పెరిక రమేష్ , పెరిక రాజు ,పెరిక నర్సింహ తదితరులు పాల్గొన్నారు అనంతరం దళిత సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కత్తుల జగన్ %హీూూూ% అధ్యక్షుడు, దళిత సంఘాల ఐ కా స రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిదల. నవీన్ కుమార్ , మాల మహా నాడు జిల్లా అధ్యక్షుడు రేఖల సైదులు ఎమ్మార్పీఎస్ నాయకులు కొండేటి మహేష్ ,సీనియర్ నాయకులు ముంతాజ్ అలీ , %ంఎ, ర్% విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివ , యునైటెడ్ ముస్లిం మైనారిటీ హక్కుల సంస్థ రాష్ట్ర కార్యదర్శి షేక్ యూసుఫ్ , బి సి సంఘ నాయకులు నగేష్ , దుర్గా పాల్గొన్నారు



# న్యూస్' లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం




**నల్గొండ - సెప్టెంబర్ 3( మనం న్యూస్ ) :** నల్లగొండ పట్టణంలోని యాటకన్నారెడ్డి కాలనీలో గల న్యూస్ పాఠశాలలో ఆదివారం పాఠశాలకు చెందిన 2013-14 పదవ తరగతి విద్యార్థులు పాఠశాల ఆడిటోరియంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి పాల్గొన్నారు. మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం ఆ బ్యాచ్ లో మరణించిన సంజయ్ భార్గవ్, సాగర్ రెడ్డి, వేణు లకు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి మాట్లాడుతూ చాలా మంది విద్యార్థులు వివిధ రంగాలలో ఉద్యోగాలు సాధించి స్థిరపడటం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జీవితంలో మంచి సత్ప్రవర్తన కలిగి ఉండి, సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థుల కమిటీ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, హెడ్ మిస్ట్రెస్ గంట్ల పద్మ, ప్రిన్సిపల్ అలుగుబెల్లి తిరుమల్ రెడ్డి, అలుగుబెల్లి స్పందన, ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, భాస్కర్, లక్ష్మణ్, పర్వత్ రెడ్డి, అర్జున్ రెడ్డి, భరత్ రెడ్డి, ఫాతిమా, విజయలక్ష్మి, నిరూప మరియు పూర్వ విద్యార్థుల కమిటీ మెంబర్స్ మణికుమార్ రెడ్డి, మునీంద్ర నాయక్, మధు కుమార్, మన్మథ రెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాల మహానాడు నాయకులు.



**మునుగోడు సెప్టెంబర్ 03(మనం న్యూస్):** మండల పరిధిలోని కొరటికల్ గ్రామానికి చెందిన జాతీయ మాలమహానాడు నాయకులు అద్దంకి వెంకటయ్య లలిత దంపతుల కుమారుడు భరత్ రాజ్ నవ్యల వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు మండల అధ్యక్షుడు చలిమీమల యాదగిరి, పెరుమాళ్ల ప్రమోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి భేరి రవీందర్, సహాయ కార్యదర్శి రెడ్డిమళ్ల వెంకటేష్, ,గోలి హుస్సేన్, ఈద యాదయ్య ,దొడ్డి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి జెండా ఆవిష్కరణ



**వలిగొండ, సెప్టెంబర్ 3 (మనం న్యూస్):** వలిగొండ మండలం లోని గుర్నాథ్పల్లి, వేములకొండ, ముద్దాపూర్ గ్రామాలలో బిజెపి జెండా ఆవిష్కరణ కార్యక్రమ లైప్కికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి బిజెపి పార్టీలో పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో చేరారు. ఈ సందర్భంగా గూడూరు నారాయణ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలోని రైతులకు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి గ్రామ ప్రజలకు తెలియజేశారు. రాష్ట్రంలో బీ ఆర్ ఎస్ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై ప్రభుత్వాన్ని నిలదీశారు. గత తొమ్మిది సంవత్సరాల నుండి ప్రజలను మభ్య పెడుతూ పాలనను సాగిస్తున్న కెసిఆర్ పై, స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పై ప్రజలు ఎదురు తిరగాల్సిన సమయం ఆసన్నమైనది అని అన్నారు. ఇక్కడి స్థానిక ఎమ్మెల్యేకు అభివృద్ధి అంటే సీసీరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లు అని మాత్రమే తెలుసు అని, ప్రజా సమస్యల పై అసెంబ్లీ లో గట్టిగా ఇరవై సెకండ్లు కూడా మాట్లాడలేని అసమర్థుడు అని, దళితులకు మూడు ఎకరాల భూమిని పంపిణీ చేస్తా అని మోసం చేస్తున్నారు అని విమర్శించారు. వచ్చే ఎన్నికలలో భువనగిరి నియోకవర్గములో బిజెపి కి అవకాశం ఇస్తే ఇక్కడి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని చెప్పడం జరిగింది. పార్టీ అధిష్టాన పిలుపు మేరకు మేరీ మాటీ మేరీ దేశ్ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాలలోని ప్రతి ఇంటి నుండి మట్టిని సేకరించడం జరిగింది. అనంతరం గుర్నాథ్ పల్లి, వేముల కొండ, ముద్దాపూర్, చిత్తాపురం, గోపరాజు పల్లి, వెంకటాపురం గ్రామాల నుండి ముఖ్య నాయకు లు కొత్త రాంచందర్ యాదవ్, శివకుమార్, మధు, సత్తయ్య గౌడ్, అంజయ్య, మల్లేష్, శ్రీకాంత్, నరేష్, సాయిలు, మహేష్, రవీందర్, నవీన్, ఉమేష్, మచగిరి లతో కలిసి 50 మందికి గూడూరు నారాయణ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జెక్కు నర్సిరెడ్డి, పాలు నాగయ్య గౌడ్, అశోక్ రెడ్డి, పట్నం కపిల్, మొగిలిపాక శ్రీను, మంద రాములు, శ్రీకాంత్, సురేష్ యాదవ్, ఆరూర్ రమేష్, కొండా మహేష్, మచ్చగిరి పాల్గొన్నారు.

# నేడు మోత్కూరుకు తుంగతుర్తి ఎమ్మెల్యే గాధరి కిషోర్ కుమార్ రాక

**మనం మోత్కూర్ :** నేడు మోత్కూర్ కి తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ వస్తున్నట్లు బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొన్నబోయిన రమేష్ ఆదివారం విలేకరులకు తెలిపారు సందర్భంగా ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో బీటీ రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపన చేసి అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి దోబీ ఘాట్ భవనం మున్సిపాలిటీ భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసి.మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నియామక ఉత్తర్వులు పంపిణీ చేసి మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో వాటర్ ట్యాంక్ శంకుస్థాపన చేస్తారని కావున మండల,మున్సిపాలిటీ లోనిప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళ,విద్యార్థి,యువజన విభాగాల నాయకులు కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరారు.

# పత్తి రైతుల కళ్ళలో ఆనందాల వెల్లువ



**చందూరు సెప్టెంబర్ 3 (మనం న్యూస్ ) :** చందూరు మండలం ధోనిపాముల గ్రామంలో చెరువులు, కుంటలు పొంగిపొర్లుతున్నాయి. ఆదివారం తెల్లవారుజామున నుండి ఉదయం 7 గంటల వరకు కురిసిన వర్షానికి చెరువులు పొంగాయి. ఈ క్రమంలో గత 15 రోజుల నుండి వర్షాలు లేక ప్రతి చేనులు మొత్తం ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్న తరుణంలో వరుణుడు కరుణించి వర్షం చినుకులు కురియడంతో చెరువులు పొంగి కాలువల ద్వారా పంట పొలాలు తడిచాయని వారు ఆనందం చెందుతున్నారు. నిన్న రాత్రి ఆదివారం ఉదయం కురిసిన వర్షానికి ఇలా వర్షపు నీటితో పంటను కాపాడుకోగలిగామని రైతులు ఆనందం చెందుతున్నారు. ఇక వర్షాభావంతో అధికంగా ఉన్న ఉష్ణోగ్రతలు కాస్త చల్లబడ్డాయని ప్రజలు ఆనందపడ్డారు.

# యాదవ కులస్తుల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలి



**చందూరు సెప్టెంబర్ 3 (మనం న్యూస్ ) :** యాదవ కులస్తులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని చందూరు మండల యాదవ సంఘం అధ్యక్షులు ఆవుల అశోక్ యాదవ్ డిమాండ్ చేస్తూ చందూరు పోలీస్ స్టేషన్ లో ఆదివారం ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా యాదవ సంఘం మండల అధ్యక్షుడు మాట్లాడుతూ.... యాదవ సమాజం తలదించుకునే అనుచిత వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెట్టడం వలన ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చొప్పరి రాజు యాదవ్, కదారి సైదులు, యాదవ్, దొటి సందీప్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల పండుగ



**వేములపల్లి సెప్టెంబర్ 03( మనం న్యూస్):** మండల కేంద్రంలోని గ్రామ ప్రజలు ముత్యాలమ్మ అమ్మవారికి ఆదివారం ఘనంగా బోనాలు సమర్పించారు. ఉదయం నుంచి మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యం వండి బోనాన్ని ఎత్తుకొని డప్పు వాయిద్యాలతో ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరంపూజలు చేసి కొబ్బరికాయలు కొట్టి తమ మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సంవత్సరం అమ్మవారు ఆయురారోగ్యాలను ప్రసాదించటం తో పాటు తమ పాడిపంటలు పండేలా చూడాలని అమ్మవారిని మొక్కుకున్నారు.

# కెసిఆర్ నాయకత్వంలోనే మైనారిటీల అభివృద్ధి- ఎమ్మెల్యే కంచర్ల

## - దేశంలో ఎక్కలేని సంక్షేమ పథకాలు తెలంగాణలో ముస్లింల కోసం - మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్

**నల్గొండ-సెప్టెంబర్ 3( మనం న్యూస్) :** మైనార్టీ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇషాక్ మొదటిసారిగా నల్లగొండకు వచ్చిన సందర్భంగా నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి గారు బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా సన్మానించారు... ఇదే సందర్భంలో నల్లగొండ మాన్యం చెలక కు చెందిన వివిధ వార్డుల నుండి మహమ్మద్ షాహిద్ భాయ్ ఎస్కే చాంద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు నాయకులు... 500 మందికి పైగా భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి కంచర్ల,ఇంతియాజ్,సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.. వారు గులాబీ కండవాలు కప్పి సాధరపూర్వకంగా పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ... కెసిఆర్ నాయకత్వంలో అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నారని... 20 సంవత్సరాలుగా నల్గొండ ప్రజలను మభ్యపెట్టి మాటలతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని ఓడిస్తే నల్లగొండలో దత్తత తీసుకుంటానని గత ఎన్నికల్లో చెప్పిన మాటకు కట్టుబడి నేడు నల్లగొండ నువ్వు నందనవనంగా 1300 కోట్ల రూపాయల ఖర్చుతో తీర్చిదిద్దుతున్నామని ఎందుకు మీ అందరి సహకారం మరోసారి కావాలని... వాటిలో చేరిన వారంతా కూడా పాత కొత్త కలిసి టిఆర్ఎస్ పార్టీ విజయానికి కృషి చేయాలని.. అందరినీ తన కుటుంబ సభ్యుల వలె చూసుకుంటామని ఈ భూపాల్ రెడ్డి మీకు అండగా ఉంటాడని తెలియజేశారు... మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ సెక్యులర్ పార్టీఅని.. సెక్యులర్ సెక్యులర్ భావాలు కలిగిన కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలు ఎటువంటి ఇబ్బంది లేకుండా కలిసి ఉంటున్నారని.మైనార్టీల కోసం దేశంలో ఏ ప్రభుత్వం కూడా చేయనని సంక్షేమ పథకాలు ఈ రాష్ట్రంలో అమలవుతున్నాయని... షాదీ ముబారక్ మైనార్టీ గురుకులాలు మైనార్టీ విద్యార్థులకు విదేశాల్లో చదువుకు 20 లక్షల ఆర్థిక సహాయం.. ఇప్పుడు మైనార్టీల ఆర్థిక స్థలం మనం కోసం పూర్తి సబ్సిడీతో లక్ష రూపాయల ఆర్థిక వెసులుబాటు.. మైనారిటీ మహిళల కోసం ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ ఇలాంటి కార్యక్రమాలను మైనార్టీల సంక్షేమం కోసం చేస్తున్నారని.. కాబట్టి మైనార్టీలందరు.. మరోసారి రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వాన్ని నల్లగండలో భూపాల్ రెడ్డి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు... కాంగ్రెస్ పార్టీ నాయకులు మరోసారి మోసపు మాటలతో మాయమాటలతో మీ ముందుకు వస్తారని... ప్రస్తుతం నల్గొండలో జరుగుతున్న అభివృద్ధిని.. చూసి వారికి సరైన బుద్ధి చెప్పాలని కోరారు... ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి... బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి, సీనియర్ నాయకులు అహ్మద్ కలీం కనగల్ ఎంపీపీ కరీం పాషా కౌన్సిలర్లు ఖయ్యుమ్ బేగ్,వట్టిపల్లి శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు సోహెల్ మైనార్టీ విభాగమ అధ్యక్షులు అన్వర్, జాఫర్ బాయ్, ఏకే ఖాన్ హసన్ సలీం ఉమర్ భాయ్ తదితరులు ఉన్నారు.

పార్టీలో చేరిన వారిలో. మీర్జా షాహిద్ %ం౧% చాంద్, అసాదుల్లా బేగ్, మహేష్, ఇర్ఫాన్, మన్నన్, లడ్డు భాయ్, అబ్దుల్ బారి అజీమ్ షాబు, సల్మాన్, ల తో పాటు 500 మందికి పైగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆ పార్టీ రాజీనామా చేసి బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు.

## రైతులకు సౌరశక్తి పరికరాలపై అవగాహణ



**గరిడేపల్లి,సెప్టెంబర్3,మనంన్యూస్:** మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో ఆదివారం సామాజిక విజ్ఞాన కళాశాల హైదరాబాద్‌కు చెందిన విద్యార్థులు రైతులకు సౌరశక్తి పరికరాల పై అవగాహణ కల్పించారు. సోలార్‌లైట్, సోలార్ ఇరిగేషన్ సిస్టం, సోలార్‌డ్రైయర్ ఏ విధంగా పనిచేస్తాయి, వాటి వలన కలిగే ఉపయోగాలు తదితర అంశాలపై రైతులకు అవగాహణ కల్పించారు. సౌరశక్తి వాడడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ రైతులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పైళ్ల



**వలిగొండ, సెప్టెంబర్ 3 (మనం న్యూస్):** మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన భద్రం సుజాత రాజలింగం దంపతుల కుమార్తె మనీషా వివాహం టేకుల సోమవారం లోని ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ వివాహానికి భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాద శంకర్ గౌడ్, ఎంపిటిసి నోముల మల్లేష్, ఎంపిటిసి టేకుల సోమవారం చేగూరి గోపాల్, నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ చింతల శంకర్ గౌడ్, బంధారపు నగేష్ గౌడ్ బందారపు నవీన్ గౌడ్, బాలరాజ్, బద్దం అయ్యప్ప గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టాలి

**తిరుమలగిరి సెప్టెంబర్ 03 మనం న్యూస్:** ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టి చట్టభద్రతను కల్పించాలని మాదిగ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లగుంట్ల సోమయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా అధికారం వచ్చిన వందరోజుల్లోనే ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ చేపడతానని బాజాపా హామీ ఇచ్చి నేటికి 9 సంవత్సరాలు గడుస్తున్న ఉలుకు పలుకులేకుండా కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బిజేపి మాట తప్పిందని తెలిపారు. ఈనెల 18 నుండి 22 వరకు జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో కచ్చితంగా వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. దీనిలో భాగంగా ఎస్సీ వర్గీకరణకు ప్రతిపక్ష పార్టీలు కుల సంఘాలు మద్దతు తెలపాలని కోరారు. 19న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని



మాదిగ ఉద్యోగులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## వైభవంగా గంగమ్మతల్లి జాతర

- పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

**హుజూర్‌నగర్,సెప్టెంబర్3, మనంన్యూస్:** యాదవుల ఆరాధ్యదైవమైన గంగమ్మతల్లి పండుగను ఆదివారం యాదవ కులస్తులు సాంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. పట్టణంలోని గోవిందపురం రోడ్డులో ఉన్న గంగమ్మ గుడి వద్ద తెల్లవారుజాము నుండే భక్తులు మొక్కులు చెల్లించి దర్శనం చేసుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గంగమ్మతల్లి అమ్మవారిని పట్టువస్త్రాలతో, గజపూలమాలలతో అలంకరించి పసుపు కుంకుమ, పంచామృతాలతో అభిషేకాలు, పూజలు చేశారు. గంగమ్మతల్లికి మొక్కులు చెల్లించేందుకు డప్పుల నృత్యాలతో, మేళతాలాలతో నత్యాలు చేస్తూ, మహిళలు బోనాలు, నీటి బిందెలు,గంపలు ఎత్తుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో గొర్రెపోతులను, మేకపోతులను, కోళ్లను అమ్మవారికి బ లిహరణ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కుల వెంకయ్య,కౌన్సిలర్లు జక్కుల వీరయ్య, జక్కుల శంభయ్య, యాదవ సంఘం కుల పెద్దలు గొట్టే వెంకటరామయ్య, జక్కుల మల్లయ్య, యల్లావుల



రాము, సైదులు, పచ్చిపాల ఉపేందర్, పాశం రామరాజు, సుంకరి శివరాం, జక్కుల నరేష్, గొట్టే నాగరాజు, గడ్డం వీరయ్య, పేరం నర్సింహా, జడ అంజి, కటారి శ్రీనివాస్, బొంబోతు శంభయ్య, పట్టణ ప్రముఖులు, భక్తులు, పాల్గొన్నారు.

**అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే....** గంగమ్మతల్లి జాతర సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శాలువ, గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, కౌన్సిలర్ గుండా ఫణికుమారి, బెల్లంకొండ అమర్, మీసాల కిరణ్, జడ అంజి, జక్కుల నరేందర్, పల్లపు రామకృష్ణ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం పునర్నిర్మాణ ఆహ్వానం



**దామరచర్ల సెప్టెంబర్ 3 ( మనం న్యూస్ ) :** శ్రీ బంగారు మైసమ్మ దేవస్థానం కల్లేపల్లి నందు నూతనముగా దేవాలయమును పునఃనిర్మాణము చేయుటకు గాను తేదీ 04.09.2023 సోమవారం ఉదయం 10:44 మిర్యాలగూడ గౌరవ శాసనసభ్యులు శ్రీ నల్లమోతు భాస్కర రావు గారిచే శంకుస్థాపన జరుగబడుచున్నది. కావున ఇట్టి కార్యక్రమానికి గౌరవ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మీడియా మిత్రులు అందరూ హాజరై కార్యక్రమం విజయవంతం చేయగలరని కోరుచున్నాను. ధీరావత్ భాషా నాయక్ చైర్మన్, గుజ్జుల కొండారెడ్డి కార్యనిర్మాణాధికారి.

## ఇంద్రవెల్లి ముత్యాలమ్మను దర్శించుకున్న పటేల్



**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 03 మనం న్యూస్:** జిల్లాకేంద్రంలోని తాళ్లగడ్డలో ఇంద్రవెల్లి ముత్యాలమ్మ బోనాల వేడుకలలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి ఆదివారం పాల్గోని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... అమ్మవారి దీవెనలతో రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుస్తునాని పేర్కోన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం దేవాలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పరుస్తానని హామి ఇచ్చారు. ఆయనతో ఆ పార్టీ నాయకులు పెద్ది రెడ్డి రాజా, గట్టు శ్రీనివాస్, శనగాని శ్రీనివాస్, పిల్లల రమేష్‌నాయుడు, నేరేళ్ల మధు, గిరి, సైదిరెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## ముత్యాలమ్మ, అంకమ్మతల్లి ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలి

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



**హుజూర్‌నగర్,సెప్టెంబర్3,మనంన్యూస్:** గ్రామ దేవతలను ప్రతిశ్రావణ మాసంలో పూజించి మొక్కులు చెల్లించుకోవడం మన తెలంగాణ సాంప్రదాయమని ముత్యాలమ్మ, అంకమ్మతల్లి ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని వేపలసింగారం గ్రామంలో ఆదివారం నిర్వహించిన ముత్యాలమ్మ, అంకాలమ్మతల్లి విగ్రహ ప్రతిష్టామహోత్సవంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి హజరై ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు అమ్మవారికి పూలమాలలు, పట్టువస్త్రాలతో అలంకరించి మొక్కులు చెల్లించారు. భక్తులు ఉదయం నుండే బోనాలు వండుకుని అమ్మవారికి నైవేధ్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, గ్రామపెద్దలు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.